తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
బుధవారం 16 అక్టోబర్ 2024
పేజీలు : 20

# ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెచ్చారు

- వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి
- గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరు
- కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు
- లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటమాడుతోంది.
- ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు



**హైదరాబాద్**

రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని కేటీఆర్ విమర్శించారు. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు మిగతా2లో

# సీతక్క, ఉత్తమ్‌లకు కీలక బాధ్యతలు

- మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల ప్రచారానికి తెలంగాణ నేతలు
- జార్ఖండ్ సీనియర్ పరిశీలకుడిగా భట్టి విక్రమార్క
- మరాట్వాడా డివిజన్‌కు సచిన్ పైలట్, ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఉత్తర మహారాష్ట్ర డివిజన్‌కు సీతక్క, డాక్టర్ నసీర్ హుస్సేన్
- ముంబయి, కొంకన్, విదర్భా, పశ్చిమ మహారాష్ట్ర డివిజన్లకు సీనియర్ నేతలు ముకుల్ వాస్నిక్, అవినాశ్ పాండే



**హైదరాబాద్/ఢిల్లీ**

మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఇందుకు సంబంధించి ఏఐసీసీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ముగ్గురికి చోటు కల్పించింది. మహారాష్ట్రలోని 5 డివిజన్లకు 11 మందిని నియమించగా.. వీరిలో తెలంగాణ నుంచి మంత్రులు సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. జార?ండ్?కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు అధిర్ రంజన్ చౌదరి, తారిక్ అన్వర్‌ని మిగతా2లో

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది



- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీస్కెళ్లాలి
- క్రమశిక్షణ అనేది చాలా కీలకం.. క్రమశిక్షణ ఉల్లంగిస్తే ఊరుకునేది లేదు
- మెదక్ జిల్లా సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్**

రాష్ట్రములో ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.మంగళవారం గాంధీ భవన్ లో జరిగిన మెదక్ జిల్లా నేతల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మనం ముందున్నం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అద్భుతమైన పాలన చేస్తున్నా రన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఇస్తున్నాం.. ఉద్యోగాల కల్పన చేసాము.బస్‌లలో - మిగతా2లో

# గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్




- వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు
- గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది.
- ప్రిలిమీనరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు

**హైదరాబాద్**

గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. -మిగతా2లో

## సీతక్క, ఉత్తమ్‌లకు కీలక బాధ్యతలు

-మొదటిపేజీ తరువాయి

నియమించారు. కేంద్ర ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ఇవాళ షెడ్యూల్ వెలువరించనున్న నేపథ్యంలో ఏఐసీసీ పరిశీలకులను నియామకం జరిగింది.

తెలంగాణకు చెందిన ఇరువురు మంత్రులకు ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు అతిపెద్ద బాధ్యతను అప్పగించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలలో ఇక ఎన్నికల సందడి నెలకొననున్న నేపథ్యంలో.. కాంగ్రెస్ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలకు, జార్ఖండ్ 81 స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఇక కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటనే తరువాయి.అందుకు ముందుగానే ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఇటీవల జరిగిన జమ్మూ కాశ్మీర్, హర్యానా ఎన్నికలలో జమ్ము కాశ్మీర్ ను కాంగ్రెస్ కూటమి వశం చేసుకోగా.. హర్యానాను బిజెపి దక్కించుకుంది. ఈ రెండు రాష్ట్రాలలో పోటాపోటీగా ప్రచారం సాగించి, ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్, బిజెపిలకు చెరో ఒక రాష్ట్రం దక్కింది. ఇక తాజాగా మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుండగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది.ఈ మేరకు ఏఐసిసి ప్రకటన జారీ చేయగా.. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నుండి ఇరువురు మంత్రులపై సరికొత్త బాధ్యతను కాంగ్రెస్ పెద్దలు ఉంచారు. వారిలో రాష్ట్ర మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉండగా.. వీరు మహారాష్ట్ర పార్టీ సీనియర్ పరిశీలకులుగా వ్యవహరించనున్నారు. నార్త్ మహారాష్ట్ర కు సీతక్క, మరత్వాడ కు ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పార్టీ స్థితిగతులను పరిశీలిస్తూ వాటిని చక్కదిద్దుతారు.అంతేకాకుండా మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాలలో ఎన్నికల నిర్వహణకు ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే.. ఇక నామినేషన్ ల పర్వం, ప్రచారాల మోతలు ఇక్కడ మ్రోగనున్నాయి. కాగా మహారాష్ట్రకు సంబంధించి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకొనేందుకు ఎట్టి పరిస్థితుల్లో అన్ని పార్టీలతో కలవాలన్నారు.అందుకు తాను కూడా సహకరిస్తానని, అయితే చర్చలు జరగాలని సూచించారు. హైదరాబాద్ ఎంపీగా గల అసదుద్దీన్ ఓవైసీ చేసిన ఈ వ్యాఖ్యలు పొలిటికల్ హీట్ పెంచాయని చెప్పవచ్చు. అలాగే అక్కడ బీజేపీ ఓటమి కోసం తాను కాంగ్రెస్ కు సహకరిస్తానంటూ ప్రకటన ఇచ్చారు. కాంగ్రెస్ మద్దతు ఇవ్వకుంటే మాత్రం.. ఎంఐఎం దారి వేరుగా ఉంటుందని అసదుద్దీన్ చెప్పారు.ఈ ప్రకటన ఓవైసీ చేసిన కొద్దిరోజులకు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులను నియమించడం, అందులో తెలంగాణకు చెందిన ఇరువురు మంత్రులకు చోటు దక్కడం విశేషం. మరి ఓవైసీ సహకారాన్ని మహారాష్ట్రలో కాంగ్రెస్ తీసుకుంటుందా.. లేదా అనేది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ఎంఐఎం మద్దతు కోరుకుంటే మాత్రం.. దౌత్యానికి తెలంగాణ మంత్రులను ఉపయోగించే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకుల అంచనా.

## ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది

-మొదటిపేజీ తరువాయి

ఉచిత సౌకర్యాలు కల్పించాం. 2 లక్షల రూపాయల రుణ మాఫీ, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల కరెంట్, స్కిల్ యూనివర్సిటీ, అనేక కొత్త విధానాలు అమలు చేస్తున్నామన్నారు.మీరంతా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీస్కెళ్లాలని పిలుపు నిచ్చారు.ప్రజల మద్దతు ప్రభుత్వానికి సంపూర్ణాంగ ఉండేలా కృషి చేయాలి..క్షేత్ర స్థాయి లో మరింత లోతుగా పని చేయాలి. రాబోయే ఎన్నిలకలో మనం మరింత గట్టిగా పని చేయాలి.స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు...నియోజకవర్గ నాయకులు కలిసికట్టుగా పని చేయాలి టీపీసీసీ అధ్యక్షులుగా నాకు ఒక పెద్ద బాధ్యత ఇచ్చారు.. నియోజక వర్గ ఇంచార్జ్ లు మంచిగా కలుపుకొని పోవాలి మెదక్ పూర్వ జిల్లాలో మనం మరింత గట్టిగా కృషి చేయాలి నియోజక వర్గ ఇంచార్జ్ భేషజాలకు పోకుండా కలిసికట్టుగా పని చేసి మంచి ఫలితాలు తేవాలి.రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలి.. క్రమశిక్షణ అనేది చాలా కీలకం.. క్రమశిక్షణ ఉల్లంగిస్తే ఊరుకునేది లేదు మెదక్ జిల్లా లో మంచి ఫలితాలు సాధించే దిశగా పని చేయాలి.

## గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

-మొదటిపేజీ తరువాయి

గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది.

గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమీనరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్లపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి.

**అందుబాటులోకి హాట్ టికెట్లు...**

మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు.

# ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెచ్చారు

-మొదటిపేజీ తరువాయి

చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అద్దె, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా? రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసు కునే ఓపిక లేదు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాట మాడుతోంది. ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా? కాలేజీలు నిరవధి కంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా? వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

**ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెచ్చారు: కేటీఆర్..**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి అన్నీ రంగాలు కుదేలయ్యాయని బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు అన్నారు. వ్యవసాయ, విద్యా, విద్యుత్ రంగాలు అధ్వానంగా మారాయని బీర్ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గురుకులాల బిల్డింగులకు కనీసం అద్దె చెల్లించలేక విద్యార్థులను రోడ్డుపైకి తెచ్చారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ ట్విటర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై



విమర్శలు గుప్పించారు.

**కేటీఆర్ ట్వీట్ ఇదే..**

“బడా భాయ్ (ప్రధాని మోదీ) రాష్ట్రంలో పత్తి రైతులకు పట్టాభిషేకం జరుగుతుంటే చోటా భాయ్ (రేవంత్ రెడ్డి) పాలనలో మాత్రం పత్తి రైతులు చిత్తు అయ్యారు. గుజరాత్‌లో మద్దతు ధరకు మించి క్వింటా పత్తి ధర రూ.8,257 పలుకుతోంది. కానీ తెలంగాణలో క్వింటా ధర కేవలం రూ.5వేలేనా?. రెండేళ్ల కిందట పత్తి క్వింటా ధర 10 నుంచి 15 వేల వరకూ పలికింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి మారింది. మార్కెట్‌కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ?. ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా?. నిన్న పెట్టుబడి సాయం అందించలేదు, నేడు కష్టించి పండించినా పంట కొనుగోలు చేయరా?. పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కార్ చెలగాటం ఆడుతోంది. ముందుచూపు లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లే పత్రి రైతులకు రాష్ట్రంలో అన్యాయం జరుగుతోంది.

**బాదుడే బాదుడు..**

కరెంట్ కోతల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇప్పుడు వాతలు పెట్టేందుకు రెడీ అవుతోంది. విద్యుత్ సరఫరాకు గ్యారెంటీ లేదు కానీ విద్యుత్ షాకులకు మాత్రం గ్యారెంటీ ఇస్తోంది. పవర్‌లోకి వచ్చి ఏడాది కాకముందే పవర్ ఛార్జీలు పెంచి జనం మీద భారం మోపడానికి సిద్ధమయ్యారు. ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి దాన్ని అటకెక్కించారు. గృహజ్యోతి పథకం ఇంకా గ్రహణంలోనే ఉంది. జీరో బిల్లుల కోసం ఎదురు చూస్తుంటే గుండె గుబేలు మనేలా కొత్త బాదుడు షురూ చేస్తారా?. ఒక్క గ్యారెంటీ అయినా సరిగా అమలు చేసింది లేదు. 420 హామీలకు అతీగతీ లేదు. రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి ఏం చేస్తున్నారు.?. 9 నెలల్లో ఎడాపెడా అప్పులు చేసి తెచ్చిన రూ.77వేల కోట్లు ఎటుపోయాయి?. అవి సరిపోక మళ్లీ ప్రజల నడ్డి విరిగే వడ్డనలు ఎందుకు?. అసమర్థుల పాలనలో ఆఖరికి మిగిలేది కోతలూ వాతలే” అని అన్నారు.

**అద్దెలు చెల్లించలేరా?**

“10 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురుకులాల పరిస్థితి అధ్వానంగా మారింది. అద్దె రాకపోవడంతో ఓ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ భవన యజమాన్ని పాఠశాలకు తాళం వేశారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాల నిర్వహణ అధ్వాన స్థితికి చేరుకుందని చెప్పడానికే ఇది మరో నిదర్శనం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.. గురుకులాలకు అద్దెలు ఇంకెప్పుడు చెల్లిస్తారు?. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ రోజురోజుకీ దిగజారిపోతోంది. దీనిపై విద్యా శాఖ మంత్రిగా ఉన్న మీరు ఇంకెప్పుడు పట్టించుకుంటారు?” అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# కొత్తగా నియామకమైన పంతుళ్ళు బాధ్యతాయుతంగా పని చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**గద్వాల అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

గద్వాల జిల్లాలో కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకమైన స్కూల్ అసిస్టెంట్లు,ఎస్జీటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రాధాన్యత అక్రమంగా అవసరమైన పాఠశాలలకు కేటాయించడం జరుగుతుందన్నారు.మెరిట్ ఆధారంగా ఆన్ లైన్ పద్ధతిలో పూర్తి పారదర్శకతతో కేటాయింపులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయ అభ్యర్థులు కేటాయించిన పాఠశాలలో బుధవారం విధులకు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు.కేటాయింపులు అనంతరం ఎలాంటి సిఫారసులకు తావు లేదని, ఉపాధ్యాయులందరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని,రాబోయే పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి జిల్లాను మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు,జెడ్పి సిఈఓ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలి

## డిఎస్పీ లింగయ్య





-గ్రామాలలో క్రైం ప్రివెన్షన్ పై దృష్టి పెట్టాలి
-వార్షిక తనిఖీల్లో భాగంగా నర్వ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన డిఎస్పీ

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):**

వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం డి.ఎస్.పి లింగయ్య నారాయణ పేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ మండల పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు.పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మరియు ఎవరికీ కేటాయించిన విధులు వారు బాధ్యతా నిర్వహించాలని, సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మరియు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. ( పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు, గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు, సిసిటిఎన్ఎస్ ప్రతి ఫైల్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. యఫ్.ఐ.అర్ లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని డిఎస్పీ లింగయ్య తెలిపారు.గ్రామాలలో పూర్తి సమాచారాన్ని విపిఓ పోలీస్ అధికారులు తెలుసుకొని ఉండాలని, వారంలో రెండు మూడు సార్లు సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు, నేరం జరిగాక ఛేదించే కన్న నేరాలు జరగకుండా ముందస్తుగా గుర్తించి నేరాలు జరుగకుండ చూసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల గురించి, మాదక ద్రవ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. పాత కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో జరిగే నేరాలను ముందస్తుగా పసి గట్టి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమం ఏఎస్సై మన్యం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్మీ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం డివిజన్ నాయకులు ఎండీ. లాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్మీ ఉత్సవాలలో పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, ధమ్మని శ్రావణ్ కుమార్, డా అవిజె జేమ్స్, పండరి రావు , శ్రీనివాస్ ముదిరాజ్, అజయ్, రహీమ్ ,ఖలీమ్ , గురువా రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలాం ఆదర్శాలే నేటి యువతకు స్ఫూర్తి



**గద్వాల అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కలాం జయంతి (అక్టోబర్ 15)వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామాంజనేయులు గౌడ్ ముందుగా ఆయన చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి,ఆయన జయంతి ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎలాంటి స్వార్థం లేకుండా దేశం కోసం తన జీవితాంతం శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు నడిపిన వ్యక్తి అబ్దుల్ కలాం అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు దేశం మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా గుర్తింపు ఇచ్చిందని అది మాత్రమే కాదు భారత రాష్ట్రపతి,పద్మ విభూషణ్ లాంటి అనేక అవార్డులు, పదవులు పొందిన వ్యక్తి అని తెలియజేశారు.సాధారణ మారుమూల తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించి,కష్టపడి చదివి తన జ్ఞానాన్ని శాస్త్ర సాంకేతిక రంగం వైపు మళ్ళించి క్షిపణులు తయారీలో మరియు అంతరిక్ష పరిశోధనలలో ఆయన సేవలు చేశారని కొనియాడారు. చివరికి ఆయన సిలాంగులోని విద్యాసంస్థలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే గుండెపోటుతో మరణం చెందాడని సూచించారు. తెలంగాణ ప్రాంతంతో కూడా ఆయనకి చాలా సంబంధాలు ఉన్నాయని తెలంగాణలో ఉన్న డి ఆర్ డి ఓ మరియు ఇతర రీసర్చ్ ఆర్గనైజేషన్లో తెలంగాణలో కొన్ని సంవత్సరాలు పాటు పని చేశాడని తెలియజేశారు.అదేవిధంగా అబ్దుల్ కలాం రాష్ట్రపతి పదవి కాలం ముగిసిన తర్వాత రాష్ట్రపతి భవన్ నుండి బయటకు వెళ్ళేటప్పుడు తను తెచ్చుకున్న బట్టలు మరియు పుస్తకాలతో చాలా సాదాసీదాగా బయటకు వచ్చాడని ఇటువంటి స్వార్థం లేని వ్యక్తిని ఈ కలియుగ కాలంలో చూడడం నిజంగా మన అందరి అదృష్టమని వారిని,వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు ఈకార్యక్రమంలో అధ్యాపకులు దేవసేనారెడ్డి, తిమోతి,జయరాం,రవి ప్రకాష్ శెట్టి,ఇఫ్తికర్,అధ్యాపకేతర బృందం హనుమంతు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి-అక్టోబర్ 15 :**
నగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారతరత్న అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో పేద కుటుంబంలో జన్మించారని చిన్నతనంలోనే పేపర్ బాయ్ గా పనిచేస్తూ తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి అకుంట దీక్షతో కఠోర శ్రమతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారని నిరంతరంగా అన్ని గ్రంథాలను చదవడంతోపాటు అత్యంత ప్రతిభా పాటవాలతో డిఆర్డిఓ లో,ఇస్రోలో పనిచేసి అంతరిక్షంలోకి సెటిలైట్లు పంపించే సామర్థ్యం ఉన్న దేశాల్లో మన దేశాన్ని చేర్చాలని అన్నారు. అగ్ని,పృథ్వీ లాంటి క్షిపణుల తయారు చేయడంలో కీలకపాత్ర పోషించి మిస్సైల్స్ మెన్ గా ప్రసిద్ధిగాంచి తద్వారా దేశ భద్రతకు అవసరమైన క్షిపణి వ్యవస్థను సృష్టించిన అద్భుత వ్యక్తి అనిఅన్నారు. కలలు కనండి వాటిని నిజం చేసుకోండి అని యువతకు స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి మహనీయుడు అబ్దుల్ కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్,మండల అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,కార్యదర్శి యుగంధర్ రెడ్డి,పాండు,వెంకటరెడ్డి,పోల శ్రీను, వీరేశలింగం,నారాయణరెడ్డి,జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న అల్లాదుర్గం జూనియర్ సివిల్ కోర్ట్ ప్రారంభం



**అల్లాదుర్గం అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)**
అల్లాదుర్గం. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న అల్లాదుర్గం జూనియర్ సివిల్ కోర్టు ఈనెల 19 ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా సబ్ జడ్జి జితేందర్, మెదక్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్ లు మంగళవారం వారు అల్లాదుర్గం కోర్టును పరిశీలించారు. అల్లాదుర్గం మండలానికి మంజూరైన సివిల్ కోర్ట్ ముస్తాబై నెలలు గడుస్తున్న ప్రారంభం కాకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ ప్రాంత ప్రజలు వ్యయ ప్రయాసలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోర్టు ప్రారంభం కావడం వల్ల అల్లాదుర్గంతో పాటు రేగోడు, పెద్ద శంకరంపేట్, టేక్మాల్, ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరింది. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు సూర్యకుమార్, అమృత్ కుమార్, హన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయ చైర్మన్ కి సన్మానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు





**నాగర్ కర్నూల్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**
మలిదశ ఉద్యమ నాయకుడు లాయర్ రాజేందర్ కి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికకు సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు కు మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసినట్లు నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ పేర్కొన్నారు. అనంతరం ఉద్యమకారుడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ ను మంత్రి శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని చైర్మన్ వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ లాయర్ రాజేందర్ మాట్లాడుతూ గ్రంథాలయ చైర్మన్ ఎన్నికకు సహకరించిన నల్లమల్ల ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే వంశీకృష్ణ మంత్రివర్యులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఉన్న గ్రంథాలయాల భవనాలతో పాటు గ్రంథాలయాలు అభివృద్ధి చెందే విధంగా అందరి సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని చైర్మన్ రాజేందర్ వ్యాఖ్యానించారు. ఆయన వెంట అచ్చంపేట నాయకులు రంగాపూర్ దర్గా కమిటీ చైర్మన్ ఎండి రఫీక్ తదితరులు ఉన్నారు

# అక్రమ దారులకు సహకరించిన ఎంపీడీవో

**-గద్వాల జిల్లాలోనే ఎందుకు ఇలా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు?**
**-అధికారులను సరైనటువంటి గాడిలో ఎందుకు పెట్టలేకపోతున్నారు పై అధికారులు?**
**-అధికారుల నిర్లక్ష్యం వల్ల ఐదు ఫీట్ల స్థలం గోల్ మాల్**
**-మూడు నోటీసులు ఇవ్వడానికి ఆరు నెలల సమయం తీసుకున్న అధికారి**
**-అంతలోనే నకిలి డాక్యుమెంట్స్ అధికారి చేతికి**




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 15:**
జోగులాంబ గద్వాల జిల్లా లో మరియు అలంపూర్ నియోజకవర్గం అధికారులంతా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? అధికారులను సరైనటువంటి గాడిలో పెట్టడానికి పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?ఎందుకంటే సరైన సమాచారంలోకి వెళ్లినట్లయితే రాజోలి మండల పరిధిలోని నసనూర్ గ్రామానికి చెందిన ఎండి.రషీద్ ఎండి.మౌలాలి అనే వ్యక్తి యొక్క నూతన గృహ నిర్మాణం ఇంటి వెనకాల ఉన్న ఐదు ఫీట్ల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తన అధికార బలాన్ని అలాగే స్థానిక ఎమ్మెల్యే అంగ బలాన్ని చూసి దురుద్దేశంతో ఉద్దేశపూర్వకంగా ఆక్రమించుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి వసంత, ఎంపీడీవో ఖాజావలి, ఇంతకుముందున్న ఎంపీడీవో గోవిందరావుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అప్పటి ఎంపీడి ఓ విచారణ చేయమని చెప్పడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు విచారణ చేయమని చెప్పిన ఎంపిడిఓ బదిలీపై వెళ్లడం జరిగింది ఆక్రమణదారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా,పోలీస్ సిబ్బంది లేకుండా,కనీసం సమాచారం కూడా లేకుండాగ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి బాధితున్ని తీసుకొని మొఖా మీదికి డైరెక్ట్ గా వెళ్లడంతో. ఆక్రమణ దారులు ముందస్తు సమాచారంతో అలర్ట్ గా ఉండి బాధితుని పై దాడి చేయాలనే ఉద్దేశంతో దురుద్దేశంతో. ఉద్దేశపూర్వకంగా అతడిని,అతనితో పాటు ఉన్న వాళ్లను కొట్టాలనే దుర్మార్గపు ఆలోచనను మనసులో ఉంచుకొని ఒక మండల అధికారి గ్రామ పంచాయితీ అధికారి మరియుగ్రామస్తులందరూ చూస్తూ ఉండగానే ఫీల్డ్ అసిస్టెంట్ అధికారి తన పథకాన్ని దాడితో ప్రారంభించాడు. వివిధ గ్రామాల నుంచి తీసుకువచ్చిన వ్యక్తులతో దాడి చేయించాడు. ఈ దాడి వెనకాల రాజోలి మండల ఎంపిడి ఓ ఖాజావలి హస్తం ఉన్నట్టు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. త్వరలో పూర్తి సమాచారంతో మీడియా ద్వారా జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువస్తాము. తెలుపడం జరిగింది. అసలు అధికారులు సరిగా పని చేయక లంచాలకు ఆశపడి ప్రజలను పీడిస్తున్నారు. ఎవరు నిజమైన వ్యక్తులు ఎవరు అక్రమ వ్యక్తులు అని చూడకుండగా ప్రతి అధికారి కూడా అక్రమదారులకే తొత్తు పలుకుతున్నారు. ఇలాంటి వారి మీద చర్యలు తీసుకోవాలని పై అధికారులకు పూర్తి సమాచారంతో తెలపడం జరుగుతుందని బాధిత వ్యక్తులు మాట్లాడడం జరిగింది.

# విఎల్ఎఫ్ స్టేషన్ శంకుస్థాపనలో పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి





**పరిగి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**
పరిగి నియోజకవర్గం పూడూరు మండలం దామగుండంలో నిర్మించనున్న విఎల్ఎఫ్ స్టేషన్ శంకుస్థాపన కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వ రెడ్డి, బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళా దినోత్సవాన్ని గ్రామీణ మహిళా కూలీల దినోత్సవంగా జరుపుకుందాం





గద్వాల్( ప్రజాజ్యోతి) అక్టోబర్ 15:

గట్టు మండలం మాచర్ల గ్రామంలో గ్రామ సంఘం లీడర్ మహేశ్వరి మండల సంఘం లీడర్ కేశమ్మ జిల్లా సంఘం లీడర్ లావణ్య ఆధ్వర్యంలో గ్రామీణ మహిళ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. టీ వివియూ,జిల్లా ప్రధాన కార్యదర్శి జీ నరసింహులు మాట్లాడుతూ,గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే వెన్నుముకగా ఉన్నారు 70 శాతంపైగా పనులు చేసినప్పటికీ మహిళలకు భూమి హక్కులు లేవు గ్రామీణ మహిళలకు విద్య పోషణాహారము వైద్య సదుపాయాలు అందుబాటులో లేవు పైగా వారిపై పనిచేసే స్థలాల్లోనూ కుటుంబంలోనూ హింస లైంగిక దోపిడీ దాడులు జరుగుతున్నాయి. ప్రపంచీకరణ ప్రైవేటీకరణ విధానాల కారణంగా పారిశ్రామిక రికార్డులు కూడా భూములు కేటాయింపుల వల్ల గ్రామాల్లో పేద ప్రజలు తమ భూముల నుండి నిర్వాసితులు అవుతున్నారు.కొన్ని ఆదివాసి ప్రాంతాలలో జీవనోపాధి లేక మహిళలు వ్యభిచారంలోకి నెట్టు వేయబడుతున్నారు. గ్రామాభివృద్ధిలోనూ ఆహార భద్రతను మెరుగుపరచడం గ్రామీణ పేదరికన్ని తొలగించటంలోనూ ప్రత్యేకించి సీడ్ కూరగాయలవిత్తనోత్పత్తిలో పోషిస్తున్న కీలకమైన పాత్రను మరియు పంట సంరక్షణ సాగులోనూ,పశుపోషణ పై పెరటి కోళ్ల పెంపకం అటవీ ఫల సాయ సేకరణ,చేపలపెంపకం శుద్ధి అమ్మకాలు.చేనేత మొదలైన వ్యవస్థలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు మహిళలు. అయితే వీరికి ఆయా నిర్ణయ అధికారం,ఆస్తి హక్కులు,నియంత్రణ అనేవి లేవు.పురుషులతో సమానంగా పనిచేసినప్పటికీ కమిషన్ కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నివేదిక ఆధారంగా ఒక్కరోజు వేతనము 850 రూపాయలు స్త్రీ పురుషులకుసమాన వేతనాలు లభించడం లేదు.ఉత్పత్తిలో ప్రధానంగాపాలుపంచుకుంటున్నది దళితబహుజన, ఆదివాసి,మహిళలే. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న ఆహారంలో సగానికి పైగా ఈ చిన్న సన్న కారు రైతు కుటుంబాలు,భూమిలేని కుటుంబాల మహిళలే ఉత్పత్తి చేస్తున్నారు . మహిళలు పనిచేయనిదే దేశానికి తిండి ఉండదని అందరూ గుర్తించాలి. ఐక్యరాజ్యసమితి 2008 లో అక్టోబరు 15వ తేదీనా ప్రపంచవ్యాప్తంగా గ్రామీణ మహిళ దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాలవేసి కూలి పని చేస్తున్న మహిళలకు మరియు మల్టీపర్పస్ వర్కర్స్ మహిళలకు గ్రామ సంఘం మహిళ అధ్యక్షులు శాలవత్ సత్కరించడం జరిగింది. 35 మంది మహిళా కూలీలు మంగళవారం రోజున బులోరాతో నినాదాలు చేసుకుంటూ వీధులు వెంబడి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ సంఘం లీడర్ మహేశ్వరి. మండల సంఘం అధ్యక్షురాలునర్సమ్మ, కేశమ్మ,మహేశ్వరి.శృతి. జయమ్మ.తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటు టీకాలు తప్పనిసరి

–జిల్లా ఇంచార్జ్ పశువైద్యశాల వైద్యాధికారి వెంకటయ్య



కొడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 15

మండల కేంద్రంలోని పశు వైద్యశాలను జిల్లా ఇన్చార్జ్ పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు మంగళవారం రోజున కౌడి పల్లి లో వ్యాక్సిన్ ని హాస్పటల్ లోని రిజిస్టర్లను పలు రికార్డులను ఆయన పరిశీలించారుఈ సందర్భంగా మాట్లాడుతూ గాలి కుంట వ్యాధి నివారణకు 6 నెలలకు ఒకసారి టీకాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు రైతులు తమ పశువులకు ఎక్కాలు తప్పనిసరిగా ఇప్పించాలని సూచించారు ఇది ఒక అంటువ్యాధి ఇది పికార్ని వైరస్ వలన సోకుతుంది తెలిపారు ఈ వ్యాధి సోకడం వలన మరణాల శాతం తక్కువ అయినప్పటికీ పశువులలో ఉత్పాదక శక్తి పునరావృతి శక్తి తగ్గుతుంది వ్యాధి లక్షణాలు అధిక జ్వరంతో నిరసించి నోరు మరియు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి నోట్లో పొక్కులు పుండ్లు అయు ఆహారం తీసుకోకుండా నోటి నిండా చొంగ కారుస్తూ ఉంటాయి పాల దిగుబడి తగ్గి రైతులు నష్టపోతారని అన్నారు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా తమ పశువులకు ఇప్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ రాజు జెవిఓ సుదర్శన్ పాణి ఎల్ ఎస్ ఓ వీరారెడ్డి అసిస్టెంట్ చిన్నయ్య ఓఎస్ సుజాత లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





గద్వాల అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

గ్రామ పంచాయితీ స్థాయిలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఎల్. ఆర్.ఎస్ దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్.ఆర్.ఎస్.క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.ప్రతి రోజు కనీసం 25 దరఖాస్తులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, వారం రోజుల్లో 250 దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులు పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమి,కోర్టు కేసులు,ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉందా అనే అంశాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. వారానికి మూడు రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తిరిగి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మండల స్థాయిలో ఎంపీఓ లు, గ్రామస్థాయిలో కార్యదర్శులు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు టీంములుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.ప్రతి దరఖాస్తు సమగ్రంగా పరిశీలించి,ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు,జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శ్రీనివాస రావు,ఎం.పి.ఓ లు,ఇరిగేషన్ ఏ ఈ లు,ఆర్ ఐలు,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఇంచార్జ్ మంత్రివర్యులను కొండ సురేఖను కలిసిన

–మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిన్ రెడ్డి



కొడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 15

మెదక్ ఇన్చార్జ్ మంత్రివర్యులు రాష్ట్ర దేవాదాయ మరియు అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారిని మంగళవారం రోజున హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన దసరా శుభాకాంక్షలు చెప్పిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి వీరితో పాటు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి రాష్ట్ర యువ నాయకులు చిలుముల శేషసాయి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆర్థికంగా వెనుకబడ్డ కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 15:**

ఆర్థికంగా వెనకబడ్డ అన్ని కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ డిమాండ్ చేశారు.మంగళవారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అగ్రకులాల వారు ఏడు శాతానికి మించి లేదని అందులో రెండు శాతానికి మించి పేదలు లేరని విద్యా ఉద్యోగాల్లో 10% రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారని పోటి పరీక్షల్లో ఎక్కువ మార్కులు వచ్చిన బీసీ అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు వచ్చిన అగ్ర కులాలకు ఉద్యోగాలు లభించాయని తమిళనాడు,బీహార్ రాష్ట్రాలలో ఈడబ్ల్యూఎస్ అమలు చేయడం లేదని తెలంగాణలో సబ్బండ కులాల జనగణన చేపట్టి దామాషా ప్రకారం అన్ని సామాజిక వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు.50 ఏళ్లుగా బీసీ కులగణన చేపట్టాలని విద్యా ఉద్యోగ ఉపాధి హార్దిక రాజకీయ పారిశ్రామిక రంగాల్లో రిజర్వేషన్లను కల్పించాలని దేశవ్యాప్తంగా నినదీస్తున్న పట్టించుకోని కేంద్రం ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10% ఎలా కల్పిస్తోందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుభం మల్లేష్,శ్రీనివాసులు,సుదర్శన్,తిరుపతయ్య నేశ లక్ష్మయ్య,సుధాకర్ గౌడ్, రాము, నవీన్ మధు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**-మండల పశు వైద్య అధికారి**

**-డా. శ్యామల**

**కీసర. అక్టోబర్.15(ప్రజా జ్యోతి)**

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 15 తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు, మూడు నెలల వయస్సు పైబడిన దూడలకు , ఆవులకు గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు కీసర మండల పశువైద్యాధికారి డా.శ్యామల తెలిపారు. గాలికుంటు వ్యాధి వైరస్ వల్ల వస్తుందని, ఈ వ్యాధి సోకిన పశువులు అధిక జ్వరం కలిగి ఉంటాయని, నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయలేక పోతాయని, కాలి గిట్టల లో పుండ్లు ఏర్పడి నడవలేక పోతాయని, పాల దిగుబడి పూర్తిగా తగ్గిపోయి పాడి రైతులకు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించడం వల్ల వ్యాధిని సులభంగా నివారించవచ్చు అన్నారు. పాడి రైతులు అందరూ విధిగా తమ పశువులకు టీకాలు వేయించాలని కోరారు. ప్రతి పశువు చెవికి గుర్తింపు ఉండాలన్నారు.నెంబర్ లేని పశువు చెవికి ఇయర్ టాగ్ వేయించాలన్నారు. పాడి రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీర్యల్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ప్రవీణ్ గౌడ్, కీసర పశువైద్య సహాయకుడు సంతోష్, సిబ్బంది యాదగిరి ,కుమార్ ,మల్లేష్ పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-వైద్యాధికారి ఎం. శివకుమార్**

**ప్రజా జ్యోతి అక్టోబర్ 15:**



దోమకాటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఎం.శివకుమార్ అన్నారు. మంగళవారం బిజినపల్లి మండల పరిధిలోని వెలుగొండ,శాయంపల్లి, వట్టెం గ్రామాలలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు దోమకాటు వ్యాధులపై ఆరోగ్య సిబ్బంది,ఆశాకర్తలతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ దోమకాటుతో మలేరియా,చికెన్ గనియా,డెంగ్యూ, మెదడువాపు,బోధకాలు వ్యాధులు వస్తాయని ప్రతి ఒక్కరు నీటిని మరుగకాచి వడపోసి తాగాలని అన్నారు.కలుషిత నీటి వల్ల వాంతులు, విరేచనాలు,కడుపునొప్పి,పసిరికల వ్యాధులు వస్తాయని జ్వర పీడితులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవళి,రమేష్ కుమార్,అశోక్,బేబీ ఉమా, మీనా కుమారి,రామలింగమ్మ,శ్వేత,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతకాలను చదవడం ద్వారా భాష పై ఉన్న జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు

## జిల్లా అదనపు కలెక్టర్ వి. లక్ష్మీనారాయణ

**గద్వాల అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**



శ్రీ జమ్ములమ్మ శతకం పుస్తకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీ నారాయణ ఆవిష్కరించారు.మంగళవారం తమ ఛాంబర్ నందు విద్వద్గద్వాల సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో శ్రీవారణాసి నాగేశ్వరరాచారి రచించిన శ్రీ జమ్ములమ్మ శతకంను ఆవిష్కరించారు.అనంతరం నాగేశ్వర చారి శాలువా బొకేతో అభినందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,శ్రీ జమ్ములమ్మ శతకంపై మాట్లాడుతూ తెలుగు భాష యొక్క పట్ల ఆకర్షణను పెంచడానికి ఇలాంటి రచనల కీలకంగా ఉంటాయని తెలిపారు.యువత, విద్యార్థులు ఇలాంటి శతకాలను చదవడం ద్వారా భాషపై ఉన్న జ్ఞానాన్ని,ఆధ్యాత్మిక చింతనను మరింతగా పెంపొందించుకోగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు బోరవెల్లి పవన్ కుమార్,హరి నాగభూషణం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రామన్ గౌడ్,భీమ్ సీన్ రావు,కవులు, అధ్యాపకులు తదితరులు, పాల్గొన్నారు.

# కులమత బేధాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని

**-రాయపోల్ ఎఎస్ఐ దేవయ్య**

**రాయపోల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి:**



భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ నినాదమని దేశ సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడటానికి ప్రతి ఒక్కరం బాధ్యత వహించాలని కులమత బేధాలు లేకుండా ప్రజలందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలని రాయపోల్ ఏఎస్ఐ దేవయ్య అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా పండగలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అసాంఘిక చర్యలకు తావులేకుండా సాంప్రదాయ బద్ధంగా అన్ని మతాల పండగలు జరుపుకోవాలన్నారు. వినాయక చవితి దుర్గామాత ఉత్సవాలకు మండపాల వద్ద డీజే సౌండ్ ఏర్పాటు చేస్తున్నారని డీజేలకు అనుమతి లేదన్నారు. డీజే పెట్టడం వల్ల శబ్ద కాలుష్యం అవుతుందని ఇతరులకు ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. గ్రామాలలో పండుగలు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవాలన్నారు.ఇతరులను కించపరిచేటువంటి పాటలు, ప్రదర్శనలు చేయకూడదు.మండపాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయన్నారు. అపరిచిత వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసర సమయంలో 100 నెంబర్ కి డయల్ చేయాలన్నారు. అలాకాకుండా సరదా కోసం 100 నెంబర్ కి డయల్ చేస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోబడతాయన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న శాంతియుతంగా పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని లేనియెడల పోలీసులను సంప్రదించాలన్నారు. అంతే తప్ప చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఎవరు ఇష్టానుసారంగా వారు ప్రవర్తించరాదన్నారు. శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, నాయకులు జీవన్ రెడ్డి, ఇసాక్, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి,సాజిద్, గ్రామ యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 17న రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

**నాగర్ కర్నూల్ ప్రజాజ్యోతి-అక్టోబర్ 15:**



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల సీతారామస్వామి దేవాలయంలో ఈనెల 17న గురువారం ఉదయం 11 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తులచే నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ రమా సహిత వెంకట సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులందరికీ వారి పేరిట గోత్రనామాలతో సంకల్పం చెప్పనున్నట్టు ఆయన తెలిపారు. పౌర్ణమి రోజు ప్రత్యేకంగా వ్రతాలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు రామాలయంలో అన్న ప్రసాద కమిటీ వారిచే మధ్యాహ్నం ఒంటి గంటకు అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు వివరాలకు 94409812532 సంప్రదించాలన్నారు.

# వనస్థలిపురం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాపోలు



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)**

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా శ్రీనివాస్ నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా దసరా పండుగను పురస్కరించుకొని ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లింగస్వామి కుమ్మర మంగళవారం వనస్థలిపురం లోని ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్ట్ గా, ఆర్ టి ఐ కార్యకర్తగా సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం సంస్థ చేస్తున్న సేవలను వివరించి పరిచయం చేసుకోవడం జరిగింది. అనంతరం శాలువా కప్పి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# పంచాయతీ కార్యదర్శి , గ్రామ ప్రత్యేక అధికారి, ఎం పి ఓ లకు షోకాజ్ నోటసులు

**-పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్**

**సంగారెడ్డి, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట జూనియర్ పంచాయతీ కార్యదర్శి సర్వ నాగలక్ష్మి, ఎంపీఓ ఇందిరమ్మ, సంజీవరావుపేట గ్రామ ప్రత్యేక అధికారి ,నారాయణఖేడ్ వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారి కె వెంకట్ రెడ్డి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ని ఆదేశించారు. నారాయణఖేడ్ మండలంలోని సంజీవరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో రక్షిత మంచినీటి సరఫరా లో నిర్లక్ష్యం కారణంగా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే . ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి ని జిల్లా అధికారులు సస్పెన్షన్ చేశారు. బాధితులకు వైద్య సహాయం అందించడం రక్షిత మంచినీరు సరఫరా కోసం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకోవడం లో పంచాయతీ కార్యదర్శి విఫలం చెందడం ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడం లో విఫలం చెందడం, గ్రామ పంచాయతీ పరిధిలో రక్షిత మంచినీటి సరఫరా పనులు పర్యవేక్షించడంలో విఫలం చెందడం కారణంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 43 ( 5) ప్రకారం పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, ఎం పి ఓ ఇందిరమ్మ, గ్రామ ప్రత్యేక అధికారి కే .వెంకటరెడ్డి లుకు సోకజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీఓపై, గ్రామ ప్రత్యేకాధికారి పై ఎందుకు చర్య తీసుకోకూడదు వెంటనే జిల్లా పంచాయతీ అధికారికి వివరణ ఇవ్వాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు. సస్పెన్షన్ గడువు ముగిసే వరకు పంచాయతీ కార్యదర్శి హెడ్ క్వార్టర్లు అందుబాటులో ఉండాలని షోకాజ్ నోటీసు లో ఆదేశించారు.

# వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేసిన వైభవ్ రెడ్డి

**- బిజెపి నాయకుడు వైభవ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**చేవెళ్ల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):**



బైక్ యాక్సిడెంట్ లో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి పట్ల చేవెళ్ల బిజెపి యువ నాయకుడు వైభవ్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు.చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ గ్రామానికి చెందిన జగ్గల కుమార్ ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి పడిపోయి నగరంలోని ప్రీమియర్ హాస్పిటల్ లో బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. ఇప్పటికి మూడు లక్షలు ఆసుపత్రికి ఖర్చయ్యాయి. విషయం తెలిసిన చేవెళ్ల మండల భారతీయ జనతా పార్టీ యువ నాయకులు మల్గారి డాక్టర్ వైభవ్ రెడ్డి వైద్య నిమిత్తం



తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు. వైద్యం కోసం ఆర్థిక సహాయం చేసిన వైభవ రెడ్డికి కుటుంబికులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వైభవరెడ్డి మాట్లాడుతూ... ప్రాణాపాయ స్థితిలో ఉన్న జగ్గల్ల కుమార్ కు ప్రతి ఒక్కరు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించాలని సామాజిక మాధ్యమంలో సోషల్ మీడియా ద్వారా ప్రజలను కోరారు.దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ మాణిక్య రెడ్డి, నాయకులు శ్రీశైలం యాదవ్, కే శ్రీనివాస్, ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్

**చేవెళ్ల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల పట్టణంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయనికి ధర్మకర్తల మండలి నియమకానికి కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ నోటిఫికేషన్ విడుదల చేశారని చేవెళ్ల వెంకటేశ్వర స్వామి ఆలయ ఈవో నరేందర్ తెలిపారు. ఆసక్తి కలవారు 20 రోజులలో సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు..

# ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు కోసం స్థల పరిశీలనకు చర్యలు

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)**

విజయవాడ జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనుల కారణంగా



ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, రోడ్ వర్క్స్ కంపెనీ అధికారులు,స్థానిక కాలనీలా పెద్దలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.రోడ్డు వెడల్పు పనుల కారణంగా యూటర్న్ లు లేకపోవడంతో వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అభిప్రాయాన్ని కాలనీల పెద్దలు వివరించారు. విజయవాడ జాతీయ రహదారిపై నిత్యం రద్దీగా ఉండడంతో రోడ్డుకు ఒకవైపు నుండి మరోవైపుకు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్య పరిష్కారానికి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ కుమార్, ఏ సి పి నవీన్ రెడ్డి, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారి చలపతి, కంపెనీ ప్రతినిధి మిథిన్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గట్టుమల్లు, వివిధ కాలనీల పెద్దలు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన దేశమొల్ల ఆంజనేయులు

**చేవెళ్ల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):**



మాజీ మంత్రి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను ఆయన నివాసంలో చేవెళ్ల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమొళ్ళ ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన టీపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం



సిద్ధిపేట ప్రజాజ్యోతి:
మంగళవారం గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు . టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం. ఈ సందర్భంగా దరిపల్లి చంద్రం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగిందన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

**– మండల పశు వైద్యాధికారి శిరీష**



చేవెళ్ల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):
గాలికుంటు వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా వేసే టీకాలను రైతులు తమ పశువులకు వేయించాలని చేవెళ్ల మండల పశు వైద్యాధికారి శిరీష అన్నారు. మంగళ వారం చేవెళ్ల మండలంలోని పల్గుట గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నేటి నుండి ఈ నెల 14 వరకు పశువులకు నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని కావున రైతులందరూ ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. వేయించకపోతే పాల దిగుబడి పూర్తిగా తగ్గిపోతుందని తెలిపారు. ఇది అంటువ్యాధి కనుక ఒకదాని నుంచి మరొకదానికి సోకే ప్రమాదం ఉంటుందని తెలిపారు. పశువులకు సీజన్ వ్యాధులు రాకుండా రైతులు అధికారుల సూచనలు సలహాలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేట గ్రామంలో వింత ఘటన

**– బర్రె తోకను కత్తిరించిన దుండగులు**



నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
మండల పరిధిలోని ఖాజీపేట గ్రామంలో వింతైన ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామానికి చెందిన బోయిన్ శేఖర్ ఇంటి తలుపులకు బయట నుండి(గొళ్ళెం)గడిపెట్టి బర్రె యొక్క తోకను కత్తిరించారు. దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురై ఇలాంటివి మళ్లీ పునరావృత్తం కాకుండా గ్రామ పెద్దలను చర్యలు తీసుకోవాలని కోరారు.

# దేశ భద్రత కోసం రాడార్ స్టేషన్లు అత్యంత ముఖ్యమైనవి











**– బలమైన మిలటరీ నిర్మించడానికి దేశం కట్టుబడి ఉంది**
**– ప్రాజెక్టు గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు**
**– దేశ భద్రత రక్షణ విషయంలో రాజకీయాలు చేయడం లేదు**
**– కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్**
**– ప్రాజెక్టును రాజకీయం చేస్తూ అడ్డుకునేవారికి పర్యావరణ ప్రేమికులకు కనువిప్పు కలగాలి**
**– రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్15 (ప్రజా జ్యోతి):
దేశ భద్రత కోసం ఈ రాడార్ ప్రాజెక్ట్ అత్యంత ఉపయోగకరమైనదని, నేడు అబ్దుల్ కలాం జయంతి నాడు శంకుస్థాపన పనులు ప్రారంభించదం హర్షణీయమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం దామ గుండం అటవీ ప్రాంతం నందు (విఎల్ఎఫ్) వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడార్ కేంద్రంను రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , నేవీ అధికారులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ దేశానికి అత్యంత ఉపయోగకరమైనదని , దేశం యొక్క బలమైన , భద్రత కోసం ఈ రకమైన స్టేషన్లు మన దేశానికి అత్యంత ముఖ్యమైనవి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్కి కృతజ్ఞతలు తెలిపారు. దేశ భద్రత రక్షణ విషయంలో రాజకీయాలు చేయడం లేదని అన్నారు. పూర్వం కమ్యూనికేషన్ మరియు సమాచారం కోసం ఈగల్ తో పాటు ఇతర పక్షులను ఉపయోగించే వారని, కమ్యూనికేషన్ వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని , ఇతర కమ్యూనికేషన్ల వ్యవస్థను బలోపేతం చేస్తు ఉపయోగిస్తున్నామన్నారు. గత ముప్పై సంవత్సరాల నుండి మన దేశం కమ్యూనికేషన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దేశం బలమైన మిలిటరీని నిర్మించడానికి కట్టుబడి ఉందని , కొందరు వ్యక్తులు ఈ ప్రాజెక్ట్ గురించి తప్పుడు సమాచారాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి హాని కలిగించదని, పర్యావరణానికి ప్రకృతికి ఎలాంటి నష్టం జరగదని అన్నారు. దేశ రక్షణ భద్రత విషయంలో కేంద్రం మరింత కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ శాఖ కు సంబంధించి నేవీ రాడార్ స్టేషన్ ను ప్రారంభించుకోవడం హర్షనీయమని, మిషన్ ను తాయారు చేసే అన్ని వ్యవస్థలు హైదరాబాద్ లో దుర్తింపు పొందినవని, దేశాముంటేనే మనముంటామని, మనముంటేనే ప్రాంత ముంటుందని అన్నారు. దేశ బద్రత కు సంబంధించిన విషయం లో రాజి పడకూడదని ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించాలని కేంద్ర మంత్రి ని కోరడం జరిగిందన్నారు. దేశ బద్రతకు ముప్పు ఏర్పడే పరిస్టితుల నుండి కాపాడే రాడార్ కేంద్రాన్ని ప్రారంభిచడం హర్షనీయమన్నారు. 1990 సవత్సరం లో ఈ ప్రాజెక్ట్ తమిళనాడు లో ప్రారంభించారన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరుగాలేదన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లదని అన్నారు. ఈ ప్రాజెక్టును రాజకీయాల కోసం అడ్డుకునేవారికి, పర్యావరణ ప్రేమికులకు కనువిప్పు కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఏంపి లు కొండా విశ్వేశ్వరరెడ్డి, డికే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డి, కాలే యాదయ్య, బి మనోహర్ రెడ్డి, నేవీ చీఫ్ అడ్మిరల్ ది నిష్ త్రిపాటి , సబ్ కలెక్టర్ ఉమా శంకేర్ ప్రసాద్, అదనపు కల్లెక్టర్ లింగ్యా నాయక్, ఉమా హారతి , నేవీ ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# బివి రాజు 104వ జయంతి వేడుకలు

- కళాశాల వర్కర్లకు దుస్తుల పంపిణీ
- ప్రభుత్వ ఆసుపత్రి,వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ
- బివిఆర్ఐటి కళాశాల యాజమాన్యం

నర్సాపూర్(ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని బివిఆర్ఐటి కళాశాల వ్యవస్థాపక చైర్మన్ పద్మభూషణ్ డాక్టర్ బి.వి రాజు 104వ జన్మదినం సందర్భంగా కళాశాల నందు శ్రీవిష్ణు విద్యా సంస్థల సెక్రటరీ శ్రీ ఆదిత్య విస్సం చేతుల మీదుగా కళాశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు,డ్రైవర్లకు,గార్డెనర్లకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిత్యం విస్సం,డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్,ప్రిన్సిపల్ సంజయ్ దూబే,మాట్లాడుతూ బీవీ రాజు కలలను సాకారం చేయడానికి అందరం కృషి చేసి సంస్థ అభివృద్ధికి మరింత పాటుపడాలని అన్నారు. అనంతరం నర్సాపూర్



ప్రభుత్వ ఆసుపత్రి,డాంగోరియా,మరియు వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.

# ప్రభుత్వం చేపట్టిన కులగణన తో బిసిలకు సమన్యాయం

-తెలంగాణ ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు బానిస నారాయణ

అందోలు, అక్టోబరు15 (ప్రజాజ్యోతి):

రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన కులగణనతో బిసిలకు సమ న్యాయం జరుగుతుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు బానిస నారాయణ అన్నారు. అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్‌పల్లి మండల కేంద్రంలో జిల్లా ముదిరాజ్ నాయకులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యులు బానిస నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమంతో బీసీ నిరుపేదలైన వారందరికీ సమన్యాయం చేకూరుతుందన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో కులగణన చేసి నిరుపేదలను ఆదుకోవాలన్న యోచన చేయలేదని అన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలను ఆదుకోవాలన్న దృష్టితో కులగనలను తీసుకువచ్చిందన్నారు. అందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి యావత్ తెలంగాణ ముదిరాజుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. -ముదిరాజ్ కులస్తులు పేరు చివరన ముదిరాజ్ అని మార్చుకోవాలి ముదిరాజ్ కులస్తులు పేరు చివరన ముదిరాజ్ అని మార్చుకోవాలని ఈ సందర్భంగా బానిస నారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కులస్తులు పేరు చివరన ముదిరాజ్ అని మార్చుకోవడం ద్వారా ముదిరాజులకు ప్రత్యేక గుర్తింపు దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తుల సంఖ్యాబలం ప్రభుత్వానికి తెలవాలన్నా.. ముదిరాజు కులానికి ఆర్థికంగా, రాజకీయంగా న్యాయం జరగాలన్నా.. ముదిరాజ్ కులస్తులందరూ పేరు చివరన తప్పనిసరిగా ముదిరాజ్ అని రాయించుకోవాలని సూచనప్రాయంగా బానిస నారాయణ తెలిపారు.



తెలంగాణ ముదిరాజ్ కులస్తులకు ఏవైనా సందేహాలు ఉంటే తనను ఈ నంబరు ద్వారా 8247262870 సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు బాగన్న, ముదిరాజ్ రాములు ముదిరాజ్, సాయిలు ముదిరాజ్, సంఘన్న ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త టీచర్లకు పాఠశాలల కేటాయింపు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్15:

డీఎస్సీ 2024 లో ఉపాధ్యాయులుగా ఎంపికైన వివిధ క్యాడర్లకు సంబంధించిన అభ్యర్థులకు మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలింగ్ పర్యవేక్షించారు. అనంతరం కొత్త ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు మెరిట్ ఆధారంగా కేటాయించిన స్కూళ్లలో విధుల్లో చేరేందుకు ఆర్డర్లను జిల్లా కలెక్టర్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా మొత్తం 234 పోస్టులకుగాను స్కూల్ అసిస్టెంట్, భాషా పండితులకు మాత్రమే రాత్రి 7 గంటల వరకు కౌన్సిలింగ్ నిర్వహించి ఆర్డర్లను జారీ చేశారు. రాత్రి 8 వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఈ కార్యక్రమంలో





రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సర్వీసెస్ మదన్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఆర్డీవో మధుమోహన్, జిల్లా సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మంచినీరు రోడ్డు పాలు

-చోద్యం చూస్తున్న జలమండలి అధికారులు

అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)



సమస్త జీవకోటికి ప్రాణాధారమైనది త్రాగునీరు, అలాంటి త్రాగునీటిని అవసరానికి తగ్గట్టుగా వాడుకొని పొదుపు చేసుకుంటే భవిష్యత్తు తరాలకు ఎంతో మేలు చేసిన వారం అవుతాం. కొన్ని ప్రాంతాల్లో త్రాగునీరు లభించక ప్రజలు అవస్థలు పడుతుంటే మరికొన్ని చోట్ల అనవసరంగా నీటిని వృధా చేస్తూ మన పిల్లల భవిష్యత్తును మనమే అంధకారంలోకి నెట్టి వేస్తున్నాము. వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంటుంది, ఇప్పటినుండి త్రాగునీటిని పొదుపుగా వాడుకుంటే వచ్చే వేసవిలో కొంతవరకు త్రాగునీటి ఎద్దడిని అరికట్టవచ్చు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు శుభోదయ కాలనీ మెయిన్ రోడ్ లో నల్లా నీరు వచ్చే రోజు కావలసిన నీటిని ఉపయోగించుకున్న తర్వాత నల్ల బంద్ చేయకుండా అలాగే వదిలేయడంతో త్రాగునీరు రోడ్లపై ఏరులై పారుతూ కాలనీ గల్లీలోకి వచ్చి చేరి బురదమయం అవుతుంది. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి త్రాగునీటి వృధాను అరికట్టి అందరికీ త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతా

-సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజాకాషక కార్యక్రమాలు భేష్

-స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధిలో పాల్పంచుకుంటా

-హాజీపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్



యాలాల్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి

గ్రామ అభివృద్ధే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామిని కావడం కోసం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నట్లు హాజీపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా శ్రీనివాస్ ను ఎమ్మెల్యే ఆహ్వానించారు. అనంతరం హాజీపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నేతృత్వంలో తాను ముందుకు సాగుతానన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో గతంలో ముందుకు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశలో తీసుకువెళ్లడం కోసమే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఏ పదవికిచ్చిన దాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీ కార్యకర్తగా అనునిత్యం పార్టీ అభివృద్ధికి పాటు పడతానన్నారు.

# బంగారు ఆభరణాలు అపహరించిన వ్యక్తులు అరెస్టు

**-వివరాలు వెల్లడించిన ఏసీపి కేపీవి రాజు**

**-ఏసీపి కార్యాలయంలో విలేకరుల సమావేశం**




**యాచారం, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** పథకం ప్రకారం వృద్ధులు మహిళల నుంచి బంగారు ఆభరణాలను అపహరణకు పాల్పడిన ఇద్దరు నిందితుల్ని ఏసిపి కెవిపి రాజు పర్యవేక్షణలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎసిపి కేవిపీ రాజు పేర్కొన్నారు. ఎసిపి కార్యాలయంలో ఎసిపి కెపివి రాజు, సీఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. ఈనెల 10న ఆకుల మైలారంలో ఒంటరిగానున్న వృద్ధ మహిళ దేవరశెట్టి సుమతమ్మ ఇంటిలోకి ఇద్దరు వ్యక్తులు ప్రవేశించి వృద్ధురాలిని ఒకరు నోరు మూయగా మరొకరు కత్తెరతో మెడలో ఉన్న పుస్తెలతాడు, చేతుల బంగారు గాజులు అపహరించి పారిపోయారని పేర్కొన్నారు. బాధితుల వివరాల మేరకు వారిని అరెస్టు చేసి బంగారం స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించామన్నారు. అరెస్టు అయిన వారిలో అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చెందిన పెద్ద అంబర్పేట్ గ్రామం వుటుకూరు ప్రభాస్ (20), నల్గొండ జిల్లాకు చెందిన శాలిగౌరారం గ్రామానికి చెందిన గుండ్లపల్లి శివ (19) గుర్తించామన్నారు. వారి వద్ద నుంచి నాలుగు బంగారు గాజులు, రెండు తులాల పుస్తెలతాడు, బెలానో కారు, ఐఫోన్, కత్తెర స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ కేసును చేదించిన పోలీసులు సిఐ కృష్ణంరాజు ఎస్ఐ తేజంరెడ్డి ఇతర పోలీసుల్ని అభినందిస్తూ రివార్డులను అందజేశారు.

# పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధింపు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ పేరుతో బంధువు అయిన ఒక మైనర్ బాలికకు దగ్గరై, లైంగిక దాడి చేసి, అపహరించి పెళ్లి చేసుకున్న సంఘటన క్రైమ్ నెంబర్ 39/2019 కేసులో నిందితుడు మండే అనిల్ తండ్రి వెంకటయ్య, వయస్సు 22 సంవత్సరాలు: మేసన్ నివాసం శ్రీనివాసపురం కాలనీ, వనస్థలిపురం కలికల్ విలేజ్ సింగరాయికొండ మండలం ప్రకాశం జిల్లా వాసికి పోక్సో చట్టం ప్రకారం పదేళ్ళ కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో 376,366 ఎ. ఐపిసి సెక్షన్ 6 పోక్సో చట్టం, వనస్థలిపురం స్టేషన్ సెక్షన్ నెంబర్785/2019, అత్యాచారం మరియు పోక్సో చట్టం ప్రకారం, ఎల్ బి నగర్లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితుడిని అక్టోబర్ 15న దోషిగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష మరియు రూ.15,000/- జరిమానా విధించబడింది మరియు బాధితురాలికి నష్టపరిహారం రూ. 10,00,000/- అందించబడింది.

# నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి







**-ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలి**

**-నూతన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్ ప్రక్రియ పూర్తి**

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** డీఎస్సీ-2024 ద్వారా జిల్లాలో ఎంపికైన 210 మంది నూతన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ విధానంలో వారికి పాఠశాలలను కేటాయింపుల ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులు సబ్జెక్టుల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించి నూతన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి పూర్తి చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, డీఎస్సీ కమిటీ చైర్మన్ బాదావత్ సంతోష్ తెలిపారు. కౌన్సిలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించి, నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు.కౌన్సిలింగ్ ప్రక్రియను, పాఠశాలలు ఉపాధ్యాయ ఖాళీల వివరాలను డీఈఓ గోవిందరాజులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల విద్యార్థుల సంఖ్య, ఖాళీలను వివరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల పోస్టుల భర్తీ కోసం ఇప్పటికే నాగర్ కర్నూల్ జిల్లాలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టుల ఆధారంగా అత్యంత పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి, అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు ఉత్తర్వులను అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 129 మంది ఎస్జిటి ఉపాధ్యాయులను జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాలలకు, 13 మంది భాష పండితు ఉపాధ్యాయులు, 66 మంది వివిధ సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలకు, ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులకు ఖాళీగా ఉన్న పాఠశాలలకు కేటాయింపుల ఉత్తర్వులను అందజేయడం జరిగిందని తెలిపారు.ఉత్తర్వులు అందుకున్న నూతన ఉపాధ్యాయులు బుధవారం నుండి తమకు కేటాయించిన పాఠశాలలకు హాజరై రిపోర్ట్ చేయాలని కలెక్టర్ సూచించారు.నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా కృషి చేయాల్సిన బాధ్యత వహించాలని సూచించారు.ప్రభుత్వ విద్యలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందుంచేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని నూతన ఉపాధ్యాయులను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిఇఓ గోవిందరాజులు, నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, శోభారాణి, డిఎస్ఓ రాజశేఖర్ రావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ల శెట్టి, వెంకటయ్య నరసింహులు, నూతన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ ప్రక్రియను వివిధ సంఘాల నాయకులు పాల్గొని పరిశీలించారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలని ఆత్మకూర్ లో ఆందోళన





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** హైదారాబాద్ లో వరుస హిందూ దేవాలయాలపై దుండగులు పాల్పడుతున్న దాడులను ఖండిస్తూ మఖ్తల్ మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో హిందు వాహిని ఆధ్వర్యంలో దాడికి పాల్పడ్డ దుండగుల దిష్టిబొమ్మ దహనం చేసి రెండు గంటల పాటు రాస్తారోకో చేపట్టారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా హిందూ దేవాలయాలపై కొందరు వ్యక్తులు కక్షపూరితంగా దాడులకు పాల్పడుతున్న దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని హిందువాహిని వనపర్తి జిల్లా సంపర్క్ ప్రముఖ్ అశోక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం హిందూ దేవాలయాలపై దాలకు పాటుపడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆత్మకూర్ ఎస్సై నరేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందువాహిని వనపర్తి జిల్లా సంపర్క్ ప్రముఖ్ అశోక్,కుమ్మరి మాసన్న, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్,తమ్మలి విజయ్,మండ్ల సూరి, సమ్మద్,ఆంజనేయులు,అశోక్,తిమ్మప్ప,కస్తూరి లక్ష్మి నారాయణ,శ్యామ్,చందు మరియు హిందూ బందువులు పాల్గొన్నారు.

# పాలమూరు ప్రాజెక్టులు పరుగులు పెట్టేనా?

**-పెండింగ్ పనులతో ఆయకట్టు ఆగమాగం**
**-కేటాయింపుల మేర నీటి వినియోగం లేక ఇబ్బందులు**
**-పాలమూరు-రంగారెడ్డి పథకంపై బ్రేకులు**
**-మంత్రుల సమీక్షతో చిగురిస్తున్న ఆశలు**

నాగర్ కర్నూల్ ప్రజాజ్యోతి-అక్టోబర్ 15:

తెలంగాణ రాష్ట్రంలోని కరువు పీడిత ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఎత్తిపోతల పథకాలు ప్రధాన అంశంగా ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ఇదే క్రమంలో ఉమ్మడి జిల్లాలో పలు ఎత్తిపోతల పథకాలు ఇప్పటికే రైతులకు వినియోగంలోకి రాగా,కొన్ని ఎత్తిపోతల పథకాలు నిర్మాణ దశలో ఉండగా మరికొన్ని ప్రతిపాదన దశలో ఉన్నాయి.ఇప్పటికే వినియోగంలోకి వచ్చిన ఎత్తిపోతల పథకాల్లో పూర్తిస్థాయిలో అయుకట్టును స్థిరీకరించలేని దుస్థితిలో ఉండగా రాజీవ్ బీమా, జవహర్ నెట్టెంపాడు, మహాత్మా గాంధీ కల్వకుర్తి, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకాల్లో ఇదే సమస్య నెలకొని ఉంది.ఈ ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోని చేపట్టగా అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఆయకట్టుకు నీరందడం ప్రారంభమైంది.పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేశామని గత ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇంకా పనులు పూర్తి కాకపోవడం వల్ల నీటి సామర్థ్యం లేకపోవడంతో దాదాపు 100 టిఎంసిల కేటాయింపుల్లో కేవలం 50 టీఎంసీల మేర నీటిని మాత్రమే వాడుకోవాలని పరిస్థితి నెలకొని ఉంది.2025 డిసెంబర్ నాటికి పూర్తి కావాల్సిన జాబితాలో నెట్టెంపాడు,కల్వకుర్తి,కోయిల్ సాగర్,బీమా ప్రాజెక్టులను చేర్చి కొద్ది నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షలో అధికారులను ప్రాజెక్టుల ప్రతిపాదనలు కోరారు.బడ్జెట్లో కేటాయింపులు చేసినప్పటికీ వాటిని రివైజ్డ్ ఎస్టిమేషన్ కె సరిపోతాయనే అభిప్రాయాన్ని ప్రజాప్రతినిధులు వ్యక్తం చేశారు.

**-అన్ని చోట్ల నిలిచిన పనులు:**- రాజీవ్ బీమా పేస్ 2 కింద ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కాగా శంకర సముద్రం జలాషయంలో ముంపుకు గురి అయిన కానాయపల్లి వాసులకు ఆర్ అండ్ ఆర్ సెటిల్మెంట్ జాప్యం కారణంగా గ్రామం ఖాళీ చేయకపోవడంతో లెఫ్ట్ కెనాల్ కింద 21 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందడం లేదు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం కింద ర్యాలంపాడు లీకేజీలతో పూర్తిగా నీరు నిలిచిపోవడం,99,100 ప్యాకేజిల పనులు దశాబ్దన్నర కాలంగా పూర్తి కాకపోవడంతో 34 వేల ఎకరాలకు నీరందడం లేదు.ఆర్డీఎస్ కు ప్రత్యామ్నాయంగా చేపట్టిన తమ్మిళ్ళ కింద తలపెట్టిన మూడు రిజర్వాయర్లు నిర్మించకపోవడంతో అనుకున్న ప్రకారం లక్ష్యం నెరవేరక మూడు పంపులు ఉండగా ప్రస్తుతం ఒకే పంపును ఉపయోగించుకునే పరిస్థితి నెలకొని ఉంది.అదేవిధంగా మల్లయ్య కుంట రిజర్వాయిర్ పనులపై త్వరగా చర్యలు తీసుకోవాలని,కొత్తగా ప్రతిపాదిస్తున్న గట్టు ఎత్తిపోతల పథకంపై కూడా క్షేత్రస్థాయి పరిశీలన చేయాల్సి ఉందని,ఇక కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద రిజర్వాయర్ల పెంపు,కాలువల నిర్మాణం,ఆయకట్టు స్థిరీకరణ పై సమీక్ష చేస్తే ఫలితం ఉంటుందని రైతుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కోయిల్ సాగర ఎత్తిపోతల పథకానికి రూ.411 కేటాయించగా ఇక్కడ మినీ లిఫ్టులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి పాలమూరు ప్రాజెక్టుల సందర్శనకు వచ్చిన సాగు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాజెక్టులను సందర్శించిన నేపథ్యంలో ప్రాజెక్టుల పనులు తిరిగి ప్రారంభమై పనులు పరుగులు పెడతాయని ఆయా ప్రాంత రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





నార్లాపూర్ పంప్ హౌస్..



పాలమూరు ప్రాజెక్టు జలాషయం....





# పిడుగు పడి యువ రైతు మృతి

కల్హే ర్ 15 అక్టోబర్ ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లాలో కల్హే ర్ మండల కేంద్రంలోని పిడుగుపాటుకు గురై యువ రైతు మృతి చెందిన సంఘటన బీబీపేట్ గ్రామంలో సాయంత్రం జరిగింది. కుటుంబ సభ్యులు, మరియుస్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన సంగెం రవి.వయస్సు 26 . సాయంత్రం పశువులకు పచ్చి గడ్డి తీసుకు రావడానికి గ్రామ శివారులోని వ్యవసాయ భూముల్లోకి వెళ్లాడు. పచ్చి గడ్డి కోస్తున్న తరుణంలో ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడడంతో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. తెలిపారు

# నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయ సంఘం



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 15:

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా విధ్యాశా ఖాధికారి కార్యాలయంలో మంగళవారం 2024 డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులకు వేకెన్సీ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్లో టి ఎస్ యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొని నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు కరపత్రాలు పంచి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీధర్ శర్మ,ఖాజా,సలీం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత బర్త్ డే హల్ చల్

ప్రజా జ్యోతి అక్టోబర్ 15:



మిర్యాలగూడ పట్టణంలో సోమవారం సాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి వరకు బంగారుగడ్డ నుండి రాజీవ్ చౌక్ వరకు కాంగ్రెస్ నేత చిలుకూరు బాలు బర్త్ డే పేరుతో అనుమతి లేని డిజెతో ర్యాలీ హంగామా చేసిన వారిపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలకృష్ణ తన కార్యకర్తలతో కలిసి తన పుట్టినరోజు వేడుకల కోసం ప్రభుత్వ అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించి, ఎలాంటి అనుమతి లేకుండా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఒక డీసీఎంలో డీజే బాక్సుల సౌండ్ పెట్టి న్యూసెన్స్ క్రియేట్ చేసిన కారణంగా డీజే ను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. అంతే కాకుండా సదరు చిలుకూరి బాలకృష్ణ, నిర్వాహకులపై, డీజే యజమానీపై కేసులు నమోదు చేశామని టూ టౌన్ పోలీసులు తెలిపారు.

# ఏకపక్షంగా ఇందిరమ్మ గ్రామ కమిటీల ఎంపిక

**– బీఆర్ఎస్ నాయకుల మండిపాటు**



**జహీరాబాద్, అక్టోబర్ 15( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం, గ్రామపంచాయతీలో ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను ఏకపక్షంగా నియామకం చేపట్టడం పట్ల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మంగళవారం ఝరాసంగం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. మూడో కంటికి తెలియకుండా గ్రామ పంచాయతీలలో ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించకుండానే ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతూ బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవో పై ప్రశ్నల వర్షం కురిపించారు. కమిటీల నియామకంపై ఎంపీడీవో ఏకపక్ష ధోరణి సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కమిటీలను రద్దుచేసి గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో కొత్త ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉద్యమిస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

# కొండగట్టులో ఘనంగా శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరకపూడి గాంధీ జన్మదిన వేడుకలు...

**–శుభాకాంక్షలు తెలిపిన పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా కొండగట్టు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లక్ష్మీనారాయణ, చర్ల రామ కృష్ణా రెడ్డి, నాగేశ్వర రావు, తడికల రాజి రెడ్డి, ఎల్లం నాయుడు, దాకూరి అక్కి రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, అబ్బులు, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్, సాయి, టైల్స్ శ్రీను మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు ధాన్యం విక్రయించాలి






**– పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి**

**–పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**కల్వకుర్తి అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలోని రైతులు దాన్యం విక్రయించాలని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో వానకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టించి పండించిన వరి ధాన్యం కొనుగోలు పగటిబందిగా చేపడతామని వారు తెలిపారు. రైతులకుధాన్యం కొనుగోలులో ఇలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు. రైతులకు అవసరం నిమిత్తం లాకర్ సదుపాయాన్ని కూడా ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్లు దేశం పుల్లారెడ్డి, రాము నాయక్, శ్రీనివాసరావు, కృష్ణ గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, వెంకటయ్య, ఫరీద్, భాస్కర్ రెడ్డి, ఏవో సురేష్, సీఈవో వెంకటరెడ్డి, కార్యాలయ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

# బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు





**–అమ్మవారి ఉపాసకులు,శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మహా పూజలు..**

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 15**

అనతికాలంలో నిర్మితమై అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారికి మహా పూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర నామార్చనలతో హరిద్రార్చన నిర్వహించడమే కాకుండా అమ్మవారికి అభిషేకం,మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి,నానా విధపలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు హాజరైన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.బగలాముఖీ అమ్మవారికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులకు ప్రతివారం మాదిరిగానే అమ్మవారి భక్తులకు కొడకంచి సుదర్శన్ గౌడ్ పులిహోర ప్రసాదం అందజేయడం జరిగినది.అమ్మవారి పూజలలో బగలాముఖీ శక్తిపీఠం ట్రస్ట్ అధికార సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యకుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,కల్లూరి వెంకటేష్,గౌడసంఘం మండల అధ్యక్షులు కొడకంచి రవీందర్ గౌడ్,వీరాస్వామి గౌడ్,కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,అమ్మవారి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కుళ్ళిన మాంసం విక్రయాలు

**–ప్రజల ఆరోగ్యంతో చెలగాటం**

**–పట్టించుకుని అధికారులు**

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 15**

వాసన పట్టిన(కుళ్ళిన) మాంసం విక్రయాలు,పట్టించుకుని అధికారులు శివ్వంపేట మండల కేంద్రంలో ఒక చేదుఘటన చోటుచేసుకుంది,చికెన్ కోసం వచ్చిన బాలుడికి వాసన పట్టిన చికెను అమ్మిన దుకాణం దారుడు,బాలుడు తండ్రి వచ్చి మాంస దుకాణం వద్ద గొడవ చేయడంతో దుకాణం దారుడు అతనికి సర్ది చెప్పి పంపించాడు,బాధితుడు మాట్లాడుతూ కూలిన మాంసం విక్రయాలతో వ్యాపారు జేబులు నింపుకుంటుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు అంటూ మండిపడ్డాడు,మాంసం విక్రయాలు పై అధికారులు పర్యవేక్షణ కరువైందంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు,కూలిన మాంసం తినడంతో ప్రజలు



అనారోగ్యం బారిన పడుతున్నారని,మాంసం దుకాణం లపై కనీస పర్యవేక్షణ కరువైందని,వెటర్నరీ డాక్టర్ పర్యవేక్షణలో కొయ్యాల్సిన మేకలను ఇష్టరాజ్యంగా కోస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని,ఇకనైనా అధికారులు మేల్కొని మాంసం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు,

# సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**

**-ఎమ్మెల్యే ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**



**యాచారం, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**

సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం మల్కిజ్ గూడలో మంగళవారం మాజీ సర్పంచ్ చీర యాదమ్మ, సుధాకర్ పాల్గొని సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గుండెల్లి రామకృష్ణ, గుండెల్లి జంగయ్య అనారోగ్యంతో ఉంటూ వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే సహకారంతో రామకృష్ణకు రూ. 45 వేలు, జంగయ్య 30 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అవ్వగా చెక్కుల్ని లబ్ధిదారులకు అందజేశారు. సుధాకర్ మాట్లాడుతూ.. కార్పొరేట్ వైద్యం భారం కాకూడదన్న సంకల్పంతో వైద్య ఖర్చులకు పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ వరంగా నిలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చీర శేఖర్ ,దేరంగుల పాండు, ఈదయ్య, వి. కొండల్, ఈశ్వర్, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు గుర్తించి పోరాటాలకు సిద్ధం చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి**

**- మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ**

**- కొత్తపల్లిలో సిపిఎం శాఖ మహాసభ**

**- నూతన శాఖ కార్యదర్శులుగా గుడ్ల జంగయ్య, పోలే శివ**



**యాచారం, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):**

కొత్తపల్లిలో మంగళవారం సిపిఎం శాఖ మహాసభ సందర్భంగా సిపిఎం పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాల్గొన్న మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండా మతం పేరుతో రాజకీయం చేస్తుందని అన్నారు. రైతులు కార్మికుల చట్టాలను కాలరాస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద అణగారిన వర్గాల పేద ప్రజలపై దాడి చేస్తుందని అన్నారు. కొత్తపల్లి గ్రామ భూ సమస్యలు ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కొత్తపల్లి గ్రామ నూతన శాఖ కార్యదర్శిలుగా గుడ్ల జంగయ్య పోలే శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కావలి జగన్, శాఖ సభ్యులు మొగులయ్య, శివ, విప్లవ్ కుమార్, సైదుల్ తదితరులు పాల్గొన్నారు.

# బిర్యానీ ఇవ్వలేదని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

**చేవెళ్ల అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):**

బిర్యానీ ఉద్దెర అడుగగా పాత బాకీ తీర్చమని హెూటల్లో కౌంటర్ పై ఉన్న వ్యక్తికి మధ్య వాగ్వాదం జరిగి కేసుకు దారి తీసింది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సయ్యద్ ఒమర్ ఫైజ్ తండ్రి సయ్యద్ నజాముద్దీన్, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి హెూటల్ వ్యాపారం, ఇంటి నెంబర్ 4-1-1/25/12, బొగ్గులకుంట, అబిడ్స్, హైదరాబాద్ నివాసి మిద్దెంగూడ గ్రామం, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా బుర్ర రాములు తండ్రి లేట్ బి మల్లయ్య, వయస్సు 39 సంవత్సరాలు వృత్తి చికెన్ షాప్, నిర్వహిస్తున్నాడు. అక్టోబర్ 14 రాత్రి 10:30 గంటలకు బుర్ర రాములు యంజి ఫుడ్ కోర్ట్ హెూటల్‌కి షాబాద్ ఎక్స్ రోడ్ వచ్చి బిర్యానికి టోకెన్ ఇవ్వమని అడగగా, ఇర్ఫాన్ భుర్ర రాములును ఇంతకు ముందున్న బాకీని చెల్లించమని అడుగగా, ఈ విషయంలో ఇర్ఫాన్‌తో రాములు గొడవ పడ్డాడు. డబ్బు లేకుండా బిర్యానీ టోకెన్‌ని ఇవ్వాలని ఇర్ఫాన్ తో గొడవ పడి చంపేస్తానని బెదిరించాడు. ఈ కేసులో బాధితుని ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 411/2024 యు/ఎస్ 308(5), 324(2), 115(2) బిఎన్ఎస్ ప్రకారం చేవెళ్ళ పోలీస్ స్టేషన్ లో నిందితున్నిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపామని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఆర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



# ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు వెల్లువ



**కూకట్ పల్లి, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పి ఏ సి ఛైర్మన్, అరికెపుడి గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీ కొండగట్టు అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ తోపాటు డివిజన్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు బోయ కిషన్, జిల్లా వెంకటేష్, భాస్కర్ రెడ్డి, మహేష్, లాలన్, సాయి, కార్తిక్ తో పాటు డివిజన్ నాయకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**-పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు**




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్ 15:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దమగాపూర్ మద్దూరు సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మద్దూరు మండల పిఎస్ చైర్మన్ నర్సిములు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు.రైతులకు ఏ గ్రేడ్ రకానికి రూ. 2320,బి గ్రేడ్ రకానికి రూ. 2300 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,కోస్గి మార్కెట్ కమిటీ చెర్మాన్ ముద్ది బీములు,జిల్లా జనరల్ సెక్రెటరీ జంగం బాబు,డీఎస్ఓ సుదర్శన్,మినీటీరింగ్ ఆఫీసర్ అనురాధ,తహసిల్దార్ మహేష్ గౌడ్,ఎంపీడీవో నరసింహారెడ్డి,వైస్ చైర్మన్ ఆంజనేయులు, ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్,వీరేష్ గౌడ్,కల్లప మల్లికార్జున్,విజయ్ కుమార్,సాయిలు, సురేందర్,పాపిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు అయ్యేవరకు ఎలాంటినూతనంగా నియామకాల నోటిఫికేషన్ లు విడుదల చేయొద్దు అన్నారు. ఎమ్ ఆర్ పిఎస్(ఎమ్ ఎస్ పి ) సిద్దిపేట జిల్లా సెక్రటరీ కొలిమి మల్లేశం అయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరగాలని అలుపెరగని పోరాటాన్ని చేశాం అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ వెనువెంటనే దేశంలో అమలు చేసి మొదటి రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలస్యం చేయకుండా వెంటనే వర్గీకరణ అమలు చేయవలసిందిగా కోరరు నిజామాబాద్ జిల్లాలో నేడు జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో యాదగిరి, కనుకయ్య, బొల్లం శ్రీనివాస్, మహేశ్ పాల్గొన్నరు

# కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఉండాలి





-ఏసీపీ పురుషోత్తం రెడ్డి

రాయపోల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి

కుల మతాలకు అతీతంగా సోదరా భావంతో మండల ప్రజలు మెదలాలని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు దౌల్తాబాద్ పోలీసులు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసిపి మాట్లాడుతూ మండల ప్రజలు కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ప్రతి ఒక్కరు మెదలాలని పేర్కొన్నారు ఇట్టి సమావేశానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తోగుట సిఐ లతీఫ్ దౌల్తాబాద్ ఎస్సై శ్రీరాం ప్రేమ్ దీప్ తదితరులు పాల్గొన్నారు

# ఆల్లవాడ గ్రామంలో రగిలిన కుల వివక్ష

- దుర్గామాత మండపంలోకి దళితులను రానివ్వని అగ్రవర్ణాలు
- అగ్రవర్ణాలను ప్రశ్నించిన దళితులపై దాడి
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు బాధితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



చేవెళ్ల అక్టోబర్ 15(ప్రజా జ్యోతి):

75 ఏండ్లు స్వాతంత్ర భారతదేశంలో కొన్ని గ్రామాల్లో కుల వివక్ష పోవడం లేదు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో కొబ్బరికాయ కొట్టేందుకు వెళ్లిన దళితులను అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు అడ్డుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామంలో గత 20 ఏండ్లుగా గ్రామస్తులంతా కలిసి దుర్గామాతను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. ఈ సారి కూడా అలాగే ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు జరిపారు. దసరా పండుగ రోజు దుర్గామాత నిమజ్జన కార్యక్రమాన్ని పెట్టుకున్నారు. ఇందులోభాగంగా గ్రామానికి చెందిన మాదిగ కులస్తుడైన బోనగిరి అర్జునయ్య పిల్లలు మండపంలో కొబ్బరికాయ కొట్టేందుకు వెళ్లారు.అది గమనించిన అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న అర్జునయ్య ఇదేంటని అడగగా.. తర్వాత మాట్లాడుదామని చెప్పి పంపించారు. ఈ విషయంపై 13 న (ఆదివారం) మాట్లాడుదామని పంచాయితీకి పిలువగా.. అర్జునయ్య మరో వ్యక్తితో కలిసి వెళ్లాడు. అక్కడికి వెళ్లగానే కులం పేరుతో దూషిస్తూ బూతులు తిట్టారు. అంతేకాదు 14 మంది.. నరేందర్ రెడ్డి, బర్ల కృష్ణ, శ్రీకాంత్, సర్సింహ రెడ్డి, వై. రాజు, రాఘవేందర్ రెడ్డి, యూ. రాజు, అరవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అఖిలేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, అనంత రెడ్డి, మల్లారెడ్డి అందరూ కలిసి వారిపై దాడి చేశారు. దీంతో బాధితులు సోమవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేయాలి

దళితులను దుర్గామాత మండపంలోకి రానివ్వడమే కాకుండా ఇదేంటని అడిగితే దాడులు చేసిన నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేయాలని కుల సంఘాల నేతలు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కుల సంఘాల నేతలు రామకృష్ణ, ప్రవీణ్, అర్జున్, కృష్ణ, సత్యా నందం, భీమయ్య, బాల్ లింగం, యాదయ్య, దర్శన్, నర్సింలు, శివ, రాజు, శ్రీను, -విజయ్.. తదితర నేతలు మంగళవారం చేవెళ్ల పిఎస్ కు వెళ్లి వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అల్లవాడ గ్రామంలో గత రెండేళ్లుగా అగ్రవర్ణాలు కులవివక్ష చూపిస్తున్నారని మండిపడ్డారు. గత యేడు కూడా దళితులను బతుకమ్మ సంబురాల్లో పాల్గొననివ్వలేదని, ఈ సారి దుర్గామాత ఉత్సవాలకు దూరం చేశారని మండిపడ్డారు. గ్రామం మొత్తం కలిసి ఉత్సవాలు చేసినప్పుడు దళితులను ఎలా రానివ్వరని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను 24 గంటల్లో అరెస్ట్ చేయకపోతే పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# జర్నలిస్టు యూసుఫ్ ను వెంటనే విడుదల చేయాలి

-జైల్లో జర్నలిస్టు యూసుఫ్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి )

జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టడం అన్యాయమని, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతిరెడ్డి, బాపురావు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు కరీంనగర్ జిల్లా జైల్లో ఉన్న జర్నలిస్టు యూసుఫ్ ను కలిసారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన విషయాలను జర్నలిస్టు యూసుఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఇతరుల కేసులో తనను ఇరికించారని, తాను ఏ తప్పు చేయలేదని, పోలీసులు కావాలని తనపై తప్పుడు కేసు పెట్టారని జర్నలిస్టు యూసుఫ్ చెప్పారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీసులు ఇటీవల తమ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని,అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సీపీఐ సహకారం




**చేర్యాల ప్రజాజ్యోతి :**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సీపీఐ పార్టీ సహకరిస్తుందని సీపీఐ సిద్ధిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పరిపాలనలో జనగామ నియోజకవర్గానికి చేసింది శూన్యమని, రెండు పర్యాయాలు గెలిచిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి భూ కబ్జాలు చేసిండు తప్ప ఈ ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. చేర్యాల ఒకప్పుడు తాలూకగా, నియోజకవర్గ కేంద్రంగా ఉండి వెలుగు వెలిగిన చేర్యాల చిన్న మండలంగా కుదించబడి పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయిందని, చేర్యాలకు పూర్వం తీసుకురావలనే ఉద్దేశ్యంతో అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీలు జేఏసీగా ఏర్పడి గత ఎనిమిది సంవత్సరాలుగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు, వినతులు, అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ స్పందించకుండా రెవెన్యూ డివిజన్ అంశాన్ని నీరుగార్చి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. డివిజన్ పరంగా చేర్యాల, కొమురవెల్లి సిద్ధిపేటలో, మద్దూర్, దూల్మిట్ట మండలాలను హుస్నాబాద్ లో, నియోజకవర్గం జనగామ, ఎంపీ భువనగిరి, జిల్లా సిద్ధిపేట ఈ విధంగా ముక్కలు చెక్కలు చేసి కుక్కలు చింపిన విస్తారులాగా విడదీసి ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలను దొరల పాలనకు చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు మేధావులు ఏకమై బీఆర్ఎస్ ను ఓడించడం కోసం ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంలో ముఖ్య భూమిక పోషించిందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపు 6 గ్యారంటీలలో భాగంగా ప్రజల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, 500లకు గ్యాస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షలు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ వంటి పథకాలు అమలు చేసి ఇచ్చిన మాటకు నిలబెట్టుకుని ప్రజా ప్రభుత్వంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి లు ఎప్పటికప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేసి సలహాలు, సూచనలు ఇస్తూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో సీపీఐ పనిచేస్తుందని గుర్తు చేశారు. చేర్యాల ప్రజల చిరకాల కోరిక రెవెన్యూ డివిజన్ అంశం, ఈ ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ మండల నాయకులు గూడెపు సుదర్శన్, సిద్దిరాం భద్రయ్య, గజ్జల సురేందర్, ఎల్లయ్య, రాజు పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్న





**-సిద్దిపేట ప్రజలకే నా జీవితం అంకితం**

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**-సిద్దిపేట అంబేద్కర్ నగర్ లో ఘనంగా పంచముఖి ఫ్రెండ్స్ దుర్గామాత శోభాయాత్ర**

**-జువ్వన్న కనకరాజు బృందానికి ప్రత్యేక అభినందనలు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

సిద్దిపేట ప్రజలకే తన జీవితం అంకితమని స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణ కేంద్రం అంబేద్కర్ నగర్ కు చెందిన పంచముఖి ఫ్రెండ్స్ జువ్వన్న కనకరాజు ఆద్వర్యంలో తొమ్మిది రోజులుగా నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. ఉత్సవాల చివరి ఘట్టమైన దేవి నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ పుర వీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోలాటం, భక్తుల జయజయ ధ్వానాల మధ్య శోభాయాత్ర ముందుకు సాగింది. అమ్మవారికి దారిపొడువున మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అమ్మవారి శోభాయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ వారి దయ సిద్దిపేట ప్రజల మీద ఉంచి చల్లగా చుడాలని కోరారు. అంబేద్కర్ నగర్ అక్కచెల్లెళ్ళకు అండగా ఉంటానని హామీనిచ్చారు. సిద్దిపేట అంటేనే నెంబర్ వన్ అని, ఆ పేరు, ఖ్యాతిని అలాగే కాపాడాలన్నారు. అంబేద్కర్ నగర్ అభివృద్ధి కోసం, సిద్దిపేట అభివృద్ధి కోసం తన చివరి శ్వాస వరకు పని చేస్తానని అమ్మవారి సాక్షిగా చెప్పారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అమ్మవారి ఉత్సవం జరపడం సంతోషంగా ఉందన్నారు. ఇంత గొప్పగా వేడుక నిర్వహించిన జువ్వన్న కనకరాజు, అతని బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# విద్యుత్ శాఖ ఏడిఈ నవీన్ కుమార్ బదిలీ

**-నూతన ఏడిఈ అర్జున్ బాధ్యతలు**



**కొడంగల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :**

విద్యుత్ శాఖ ఏడిఈ నవీన్ కుమార్ గత నాలుగు సంవత్సరాలుగా కోడంగల్ లో విధులు నిర్వహించి బదిలీలో భాగంగా ఏ డి ఈ, డిపి ఈ, హెచ్ టి, మెటర్స్ హైదరాబాద్ లో బాధ్యతలు స్వీకరించగా కోడంగల్ లోని తన స్థానంలో ఏడీఈ గా అర్జున్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏడీఈ నవీన్ కుమార్ మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన తరువాత నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేశానని, నియోజకవర్గంలోని మూడు సబ్ స్టేషన్ లకు ఉచితంగా భూమి రైతుల నుండి తీసుకొని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదంలో గాయాలైన వారికి ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులను పంపిణీ చేసినట్టు తెలిపారు. అనేక రోజుల నుండి పెండింగ్ లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించామని తెలిపారు. నూతన ఏడీఈ గా బాధ్యతలు స్వీకరించిన అర్జున్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలు రాకుండా కృషి చేస్తానని రైతులు, ప్రజలు, అధికారులు సహకరించాలన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకి ప్రత్యేక చర్యలు

**- జిల్లా పశువైద్యాల శాఖ అధికారి డాక్టర్ సదానందం**



**కొడంగల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ :**

పశువులకు సోకే ప్రధాన వ్యాధుల్లో గాలికుంటు ఒకటని సకాలంలో వ్యాధి లక్షణాలను గురించి నివారణ చర్యలు చేపట్టకపోతే పశువులు, వాటి పాలు దాగిన దూడలు మృత్యువాత పడే ప్రమాదం ఉందని జిల్లా పశు వైద్యాధికారి సదానందం, అసిస్టెంట్ డైరెక్టర్ నోహ లు అన్నారు. మంగళవారం కొడంగల్ లోని పశువైద్య శాఖ కార్యాలయంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్తా లు ముఖ్యఅతిథులుగా హాజరై జిల్లా పశువైద్యాధికారి సదానందం, అసిస్టెంట్ డైరెక్టర్ నోహ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పశువైద్యశాలతోపాటు అన్ని గ్రామాల్లో ఆవులు, ఎద్దులు, గేదెలకు టీకాలు వెయ్యనున్నట్లు తెలుపుతూ వ్యాధి వ్యాప్తి ఇలా జరుగుతోందని జాగ్రత్తలు పాటించాలని గాలికుంటు వ్యాధి పికోర్నా విరిడే వైరస్ ద్వారా వస్తుంది. గాలికుంటు వ్యాధి అనేది సూక్ష్మతి సూక్ష్మ క్రీముల ద్వారా సంభవిస్తుంది. ఈ వ్యాధి పశువులు కలుషిత నీరు, ఆహారం, వాయు కాలుష్యం ద్వారా వ్యాప్తి చెందుతుంది. పశువులు అలాంటి ఆహారం, నీరు తీసుకోకుండా పాడి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి.

# నేవీ రాడార్ స్టేషన్ మన ప్రాంతంలో రావడం సంతోషంగా వుంది




**–ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

పరిగి, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):

పరిగి నియోజకవర్గంలోని పూడురు దామగుండంలో ఏర్పాటు చేస్తున్న ఇండియన్ నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్రం రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కలిసి పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ప్రారంభించడానికి ఇండియన్ నేవీ అధికారులు గత 15 సంవత్సరాల నుండి ఈ నేవీ ప్రాజెక్ట్ కు పడిన కష్టం మన దేశం కొరకు ప్రాణాలర్పించినటువంటి వీర జవాన్లకు, ఏపీజే అబ్దుల్ కలాం జయంతి రోజు దేశానికి ఈ యొక్క ప్రాజెక్టును మన ప్రాంతం వికారాబాద్ పరిగి నుంచి అంకితం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే



అడ్డాకుల, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)

అడ్డాకుల మండలం లోని పొన్నకల్ గ్రామానికి చెందిన వెల్టూర్ రాజేశ్వర్ రెడ్డి కిడ్నీ స్టోన్ ఆపరేషన్ కు సంబంధించి లక్ష రూపాయలు, కొత్తకోట మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన జె. ప్రభాకర్ కిడ్నీ సంబంధిత వైద్యం కోసం, రెండు లక్షల 50 వేల రూపాయలు, దేవరకద్ర మండలం పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్ ఆపరేషన్ కు 1లక్ష 75 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన ఎల్ ఓ సిలను మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు హేమవర్ధన్ రెడ్డి, బొక్కలపల్లి దశరథ రెడ్డి, మండల యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# పశువులు బలిష్టం ఆరోగ్యం కొరకు హైబ్రిడ్ దాన కో 1 రకం మేలు

**– పైలట్ ప్రాజెక్టుగా కో1 నీపేర్ హైబ్రిడ్ గంట్లు దాన ఏర్పాటు చేయాలి**

కొడంగల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి న్యూస్ ::




కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని పశు వైద్యశాలకు విచ్చేసిన జిల్లా డాక్టర్ సదానందం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నోహాతో కలిసి మాట్లాడుతూ పాడి పశువులు ఉన్న రైతులు తమ పశువులు ఆరోగ్యంగా బలిష్టంగా ఉండాలంటే కో1 హైబ్రిడ్ రకం గంట్లు పొలాలలో నాటుకొని తగిన సమయంలో వాటిని కత్తిరించి బలిష్టంగా, ఆరోగ్యవంతంగా, ఉంటాయని పాల దిగుబడి పెరుగుతుందని వీటితోపాటు రైతులు తమ పొలాలలో గడ్డి విత్తనాలు వర్షాకాలం ముగిసే లోపు గడ్డి విత్తనాలు విత్తుకుంటే వేసవికాలంలో పశువులకు దానగా ఉపయోగపడుతుందని రైతుల కోసం గడ్డి విత్తనాలు 75% సబ్సిడీ ధరకు లభిస్తాయని గడ్డి విత్తనాలు అవసరం ఉన్న రైతులు పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నోహా ను సంప్రదించాలని పశువులతోపాటు , మేకలు గొర్లు తదితర వాటికి కో1 హైబ్రిడ్ రకం నే ఫైర్ దాన గంట్ల ఎంతో మేలని తెలియజేశారు. పశువర్ధక శాఖ మామిడిపల్లిలో పశుగ్రాసం కొరకు విభిన్న రకాలైన దాన ఉత్పత్తులు తదితర వాటిని తెలుసుకోవడానికి మామిడిపల్లి సందర్శించి తమ అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని తెలుపుతూ బహువార్షిక కో1 నేపైర్ కొడంగల్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి విన్నవించారు.

# ఆవాలతో అబ్దుల్ కలాం చిత్రం వేసిన రామకోటి రామరాజు

**–మాతృ దేశాన్ని ప్రపంచం ముందు తలెత్తుకునేలా చేసిన మహానుభావుడు**

**–ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞునుడు**

రాయపోల్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి



భారత మాజీ ప్రధాని, భారతరత్న అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఆవాలతో అబ్దుల్ కలాం చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జననం ఓ సాధారణమైనదే కావొచ్చు కానీ మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేదిగా ఉండాలని ఆయన చెప్పిన మాట మరువొద్దన్నారు. ప్రపంచం గర్వించదగిన శాస్త్రజ్ఞుడు, యువతకు మార్గనిర్దేశకుడు. జీవితాంతం దేశ ప్రతిష్ఠ కోసం తపించి అసమాన దేశభక్తుడు. భారత మాజీ ప్రథమ పౌరుడు, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు.

# అనుమతులు లేని మద్యం తరలింపు ఇద్దరు అరెస్టు

యాచారం, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):



గుర్తుతెలియని వ్యక్తులు అనుమతులు లేకుండా మద్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మడానికి ప్రయత్నించిన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మంగళవారం మండలంలో నున్న లక్కీ వైన్స్ నుండి ఇద్దరు వ్యక్తులు కలసి ఎక్కువ మొత్తంలో అక్రమంగా ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించేందుకు ఆటోలో రవాణా చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తులు మద్యాన్ని నందివనపర్తి వైపు తీసుకెళ్తున్నారన్న పక్కా సమాచారంతో, మొగుల్లవంపు వద్ద వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తుండగా తనిఖీల్లో ఒక ఆటోలో నుండి ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించారని అట్టి వ్యక్తులను ఆటో ను అదుపులోనికి తీసుకుని వాహనాన్ని తనిఖీ చేయగా మద్యం సీసాలు గల కాటన్ డబ్బాలు గుర్తించామన్నారు. అందులో కింగ్ఫిషర్ పది కాటన్ డబ్బాలు, హే వార్డ్ 5000 స్ట్రాంగ్ బీర్లు మూడు కాటన్ డబ్బాలు, నాకౌట్ బీర్లు రెండు కాటన్ డబ్బాలుగా గుర్తించామని పేర్కొన్నారు. అనంతరం ఇద్దరు వ్యక్తుల వివరాలు తెలుసుకోగా ముక్తల లింగం (35) నంది వనపర్తి, పంబాల బిక్షం (40) నందివనపర్తికి చెందిన వారిగా గుర్తించామన్నారు. ఎక్సైజ్ చట్టం కింద కేసు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.